17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 19 జూలై 2024 పేజీలు 9

## దోమలు ఉత్పత్తి అయ్యే హాట్ స్పాట్‌లపై

# ప్రత్యేక దృష్టి పెట్టండి

### జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలో దోమలు ఉత్పత్తి అయ్యే హాట్ స్పాట్ లను గుర్తించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ జోనల్ కమిషనర్,లు అడిషనల్ కమిషనర్ యుసిడీ, హెల్త్, చీఫ్ ఎంటమాలజి, కాల్ సెంటర్ ఓఎస్డి లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... డెంగ్యూ వ్యాధి నివారణలో భాగంగా పాఠశాల, కాలేజిలలో చేపట్టే అవగాహన కార్యక్రమాలను వెంటనే పూర్తి చేసి, హాట్ స్పాట్ ల పై దృాఎష్టి సారించాలన్నారు. ముఖ్యంగా బస్తీలు, భవన నిర్మాణ స్థలలా వద్ద పని చేసే కార్మికులు, వసతి గృాఎహాల్లో, ఓపెన్ స్థలలో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛ ఆటో డ్రైవర్ నిర్దేశించిన ప్రకారంగా చెత్త సేకరణ, డైలీ హాజరు అయిన వారికి సర్కిల్, జోన్ వారీగా

మిగతా 2లో

## కలెక్టరేట్‌లో ప్రజా పాలన సేవా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలనకు సంబంధించిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మిపథకాలురాని దరఖాస్తుదారులు ప్రజా పాలన సేవా కేంద్రంద్వారా డేటా సవ రణ చేసుకోవచ్చని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం లక్డికాపూల్‌లోని జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా పాలన సేవా కేంద్రంను జిల్లా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన ఆరు గ్యారంటీలల్లో భాగంగా గృహజ్యోతి,మహాలక్ష్మిద్వారా అమలవుతున్న రూ.500లకే గ్యాస్,200 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ సరఫరా స్కీమ్‌ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు డేటా సవరణకోసం ప్రజాపాలన సేవా కేంద్రానికు వెళ్ళి డేటాను సవరణ చేసుకుని తగిన లబ్ది పొందాలన్నారు. ఈ కేంద్రం ప్రతి రోజు ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటల వరకు పనిచేస్తుందని, సెలవు రోజుల్లో సేవా కేంద్రం అందుబాటులో ఉండదన్నారు. డేటా సవరణకోసం వెళ్ళె దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డు, ఆధార్ కార్డ్,విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెం.గ్యాస్ కనెక్షన్ నెం. ఏల్పీజి కస్టమర్ ఐ.డి.,మొబైల్ నెంబర్‌లను తీసుకెళ్ళాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి,ఈడిఎం రజిత,కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాములు,ప్రజా పాలన వార్డ్ అధికారి బిందు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు ని ఆశ వర్కర్లు కలిసి తమ సమస్యలను పరిస్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చుడం లేదని ఆశా వర్కర్లు పేర్కొన్నారు. ఆశా వర్కర్లు

మిగతా 2లో

### 20న సీఎం చేతుల మీదుగా

# గోపనపల్లి ఫ్లైఓవర్ ప్రారంభం

### కార్పొరేటర్,జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఫ్లైఓవర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నల్లగండ్ల, గోపన్పల్లి, తెల్లాపూర్, చందానగర్వాసులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గుతాయనే ఉద్దేశంతో గోపన్పల్లిలో రూ. 28 కోట్ల 50 లక్షల అంచనావ్యయంతో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టారు. ఈ మేరకు వాహనదారుల సేవలకు ఫ్లై ఓవర్ సిద్ధమైంది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శనివారం పైవంతెన

మిగతా 2లో

# దొడ్డ వెంకటేశ్వర్లుకు ఘనంగా జన్మదిన వేడుకలు

## అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్, రామంతపూర్ సీనియర్ సిటిజన్ గ్రూప్ నుండి వెంకటేశ్వర్లుకు బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ మరియు రామంతపూర్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో దొడ్డ వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలు రామంతపూర్ గుప్తా గార్డెన్లోని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ భవన్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ మిత్రులు వెంకటేశ్వర్లుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ తనలో ఉన్న సుగుణాల గురించి చాలామంది మిత్రులు మాట్లాడారు. అసోసియేషన్ ఒక పండగ వాతావరణాన్ని తలపించింది .అదేవిధంగా చాలామంది మిత్రులు శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ రెండు గ్రూపుల సభ్యులు దేవరుప్పుల ఆంజనేయులు ,పద్మ పాండురంగం నక్క రమేష్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లుకు శాలువగప్పి సన్మానం చేశారు. పుట్టినరోజు సందర్భంగా మిత్రులందరూ వెంకటేశ్వర్లుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తన పుట్టినరోజు గుర్తుపెట్టుకుని ఘనంగా నిర్వహించినందుకు మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన మిత్రులు తండు ఆంజనేయులు గౌడ్, పూజారి సోమయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, దేవరుప్పుల విజయ్ కుమార్, దేవరుప్పుల బాలకృష్ణ , పయ్యావుల సత్తయ్య , దేవరుప్పల కుమార్, ఆర్టీసీ రాములు, మనోహర్ యాదవ్, గంగాధర్, దేవేందర్, నామాల కృష్ణ, గడ్డమీద సత్యనారాయణ, శేఖర్ ,దయాకర్ , పాల్గొన్నారు.

## అమీర్పేట్ గ్రామంలో జరిగిన మొహర్రం పండుగ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి తనయుడు పి. కార్తీక్‌రెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో బుధవారం రాత్రి మొహర్రం పండుగలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా హజ్రత్ అలీ బీ ఫాతిమా జాహెరా, ఇమామే హసన్,ఇమామే హుస్సేన్,ఇమామే ఖాసీం,హజ్రత్ అబ్బాస్,బారా ఇమాం బడే నాల్ సాబ్,ఛోటే నాల్ సాబ్ పీర్లను స్థానికులు దర్శించుకుని,దట్టీలు సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి కుమారుడు పి. కార్తీక్‌రెడ్డి విచ్చేసి,పీర్లకు దట్టీలు సమర్పించారు. ప్రారంభంలో ఆయన ప్రత్యేకంగా గ్రామంలోగల హవేలి ఆషూర్‌ఖానా గుమ్మటం పీర్ల ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ముతావల్లీ మహ్మద్ అమీరుద్దీన్ ప్రత్యేకంగా కార్తీక్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్తీక్‌రెడ్డి ప్రత్యేకంగా ఇక్కడి ఆషూర్‌ఖానా స్థితిగతుల గురించి నిర్వాహకులు మహ్మద్ అమీరుద్దీన్‌ను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇక్కడి అషూర్‌ఖానాకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, మట్టి గోడలతో ఉన్న ఈ ఆషూర్‌ఖానా భారీగా వర్షాలు కురుస్తే, వర్షానికి గోడలు పడిపోయే ప్రమాదం ఉందని, ఆషూర్‌ఖానాకు తగిన మరమ్మతులకోసం తగిన నిధులు మంజూరుకు సహకరించాలని ఆయన విన్నవించారు. అందుకు ఆయన వెంటనే స్పందించి, ఇక్కడి విషయాన్ని స్థానిక ఏమ్మెల్యే పి. సబితా రెడ్డి అమ్మగార్కి వివరించి,తగిన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మజీద్‌వద్ద మహ్మద్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో భక్తులకు షర్బత్‌ను పంపిణీ చేశారు. పీర్ల గుమ్మటంవద్ద అన్నదాన కార్యక్రమంకూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. మహేశ్వరం నియోజ కవర్గం సీనియర్ నేత మహ్మద్ సమీరుద్దీన్,సంఘ సేవకుడు షేక్ హాజీ,బడేనాల్ సాబ్ పీర్ల తరపున నరేందర్ సాగర్,బన్సీలాల్ తోపాటు మహ్మద్ జలాలుద్దీన్,మహ్మద్ సలాఉద్దీన్, మహ్మద్ హబీబుద్దీన్,మహ్మద్ నూరుద్దీన్, మహ్మద్ హాఫీ జుద్దీన్,మహ్మద్ వాజీద్, మహ్మద్ ఇస్మాయిల్,కార్వాన్ ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా ఫౌండర్ ఫ్యామిలీనే కలిసిన డాక్టర్ కోట నీలిమ



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఈ నెల 21,22న లష్కర్ లో జరగనున్న శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతరను వైభవంగా జరుపుకునేందుకు ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సూరిటీ కామేశ్వర్ , చైర్మన్ రామేశ్వర్ లను కలిసి జాతర ఏర్పాట్లు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. బోనాల పండుగ 21 రోజు జరిగే బోనం సమర్పణ కార్యక్రమం మరియు 22వ తేదీ జరిగే రంగం కార్యక్రమం గురించి ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ ని అడిగి వివరాలు డాక్టర్ కోట నీలిమ తెలుసుకున్నారు . అమ్మవారి దర్శనం కోసం లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం,దేవాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. బోనం తీసుకొచ్చే మహిళా భక్తులకు అమ్మవారి దర్శనం త్వరగా జరిగే విధంగా చర్యలు తీసుకున్న విధంగా అన్ని చర్యలు తీసుకుంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఎం కృష్ణ బోర్డు మెంబర్స్ శ్రీకాంత్ చారి శ్రీమతి ఉష తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా మొహర్రం వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందా నగర్లో, ముస్లిం సోదరులు గురువారం మొహరం పండుగ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి, పీర్ల ఊరేగింపు వేడుకలలో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ హిందువులు, ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ మొహరం అని అన్నారు. మతసామరస్యానికి ప్రతీక పీర్ల పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబు మియా, షేక్ గౌస్, మహమ్మద్ కాజా మియా, మొహమ్మద్ షాకీర్, షేక్ అతిల్, నందానగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు హరిబాబు, దాస్, శంకర్, పద్మ,లక్ష్మి,శిరీష,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమలు ఉత్పత్తి అయ్యే హాట్ స్పాట్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**మొదటి పేజీ తరువాయి :**గుర్తించి అవార్డు ప్రధానం చేయాలని శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ను ఆదేశించారు. అదేవిధంగా స్వచ్ఛ ఆటో హాజరు పరిస్తితి సరిగా లేని పక్షంలో వారి పై చర్యలు తీసుకోవాలని, ఈఎంఐ పూర్తి చేసిన స్వచ్ఛ ఆటో యజమాని సక్రమంగా హాజరు కాకుండా, నిర్దేశించిన ప్రకారంగా చెత్త సేకరణ చేయని పక్షంలో కూడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈఎంఐ పూర్తి కానీ స్వచ్ఛ ఆటో చెత్త సేకరణలో గాని, సక్రమంగా హాజరు కాని పక్షంలో ఆసక్తి ఉన్న నిరుద్యోగి కేటాయింపు చేయాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన జివిపిల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. స్వచ్ఛ ఆటోలో చెత్త వేయని కుటుంబాలని గుర్తించి స్వచ్ఛ ఆటోలలో వేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. షాపింగ్ మాల్, సినిమా థియేటర్లలో టాయిలెట్ లు పరిశుభ్రంగా ఉండే విదంగా, ఫైర్ సేఫ్టీ కూడా పరిశీలన చేసి సర్కిల్ వారీగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

## 20న సీఎం చేతుల మీదుగా గోపనపల్లి ఫ్లైఓవర్ ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి :** ప్రారంభోత్సవం జరగనున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన గురువారం డీసీ రజినీకాంత్ రెడ్డి, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,ఆర్ అండ్ బి ,జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హెచ్ సి యు బస్ స్టాండ్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు వయా వట్టినాగులపల్లి మీదుగా నిర్మిస్తున్న రేడియల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం గోపన్ పల్లి తండా వద్ద ఫ్లై ఓవర్ ను నిర్మాణం చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగనున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు.ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తల పై ఎమ్మెల్యే గాంధీ అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎటువంటి లోటు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు డీఈ సీతారామయ్య , ఏఈ అజయ్ కుమార్ , జీహెచ్ఎంసీ అధికారులు ఈఈ శ్రీనివాస్, డీఈ స్ట్రీట్ లైట్స్ మల్లికార్జున్,ఏఎంఓహెచ్ నగేష్ నాయక్, ఎస్ఆర్ పి భరత్, గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ ,రాజు నాయక్, అనిల్ ,మల్లేష్ , వినోద్ , నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**మొదటి పేజీ తరువాయి :**సమస్యలను విని స్పందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు రాష్ట్రంలోని ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైతే బిఆర్ఎస్ పార్టీ తరవున అసెంబ్లీలో చర్చించి తగిన న్యాయం జరిగేలా చూస్తామని, ఆశా వర్కర్ల సమస్యలను మాజీ మంత్రి హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఆశా వర్కర్ల సమస్యలపై స్పందించాలని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతూ హరిష్ రావు కి లేఖ రాయడంతో పాటు నేరుగా లేఖను అందజేశారు.

## సంతోష్ నగర్ డివిజన్‌లోని అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::యాకుత్ పురా నియోజకవర్గ పరిధిలోని సంతోష్ నగర్ డివిజన్లో ఖలందర్ నగర్, గోల్డెన్ జూబ్లీ స్కూల్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను యాకుత్ పురా నియోజకవర్గం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ స్థానిక కార్పొరేటర్ ముజాఫర్ తో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. డివిజన్లోని ప్రజలతో సమావేశమైన ఆయన పురోగతిని సమీక్షించారు. అలాగే ప్రతిపాదనలు మరియు ఆకాంక్షలు అనవసరమైన అనుమతి లేని పనులను గుర్తించారు.తమ బస్తీలో కానీ కాలనీలో కానీ ఎలాంటి సమస్యలు ఉన్న స్థానిక కార్పొరేటర్ లేదా తన కార్యాలయానికి వచ్చి సమస్యలకై ఫిర్యాదు చేయాల్సిందిగా చెప్పారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, వాటర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# కార్గో ప్యాసింజర్ రవాణాతో ఆర్థిక అభివృద్ధి




సోమాజిగూడ/మేజర్ న్యూస్: కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈరోజు ఇక్కడ జరిగిన స్టేక్హోల్డర్స్ కాన్ఫరెన్స్లో నాగాలాండ్లో జలమార్గాల సామర్థ్యాన్ని ప్రారంభించే లక్ష్యంతో ప్రధాన కార్యక్రమాలను ప్రకటించారు. నాగాలాండ్ ముఖ్యమంత్రి, నీఫియు రియో సర్బానంద సోనోవాల్తో కలిసి టిజు జుంకీ (నేషనల్ వాటర్వేస్ 101) అభివృద్ధిని ఇన్ల్యాండ్ వాటర్వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యుఏఐ), నాగాలాండ్ ప్రభుత్వ రవాణా శాఖ రెండూ కలిసి నావిగేషన్ సాధ్యాసాధ్యాల కోసం అధ్యయనం చేయడానికి కలిసి పని చేశాయి. రియో సోనోవాల్ కమ్యూనిటీ జెట్టీలతో డోయాంగ్ రివర్ సరస్సు యొక్క అపారమైన పర్యాటక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి చొరవ తీసుకోవాలని అలాగే రో పాక్స్ ఫెర్రీల అధ్యయన సాధ్యాసాధ్యాలను కూడా ప్రకటించారు. దీనివల్ల రాష్ట్ర పర్యాటక అవకాశాలు పెరుగుతాయి. పోర్ట్స్, షిప్పింగ్ వాటర్వేస్ మంత్రిత్వ శాఖ (ఎం ఓ పి ఎస్ డబ్ల్యు), భారత ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ, ఇన్ల్యాండ్ వాటర్వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యూఏఐ) నిర్వహించిన స్టేక్హోల్డర్స్ కాన్ఫరెన్స్ ఇంటరాక్టివ్ సెషన్లో ఈ పరిణామాలు ఈరోజు ఇక్కడ ప్రకటించబడ్డాయి. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి యంతుంగో పాటన్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, జలమార్గాలు అత్యంత పొదుపుగా, స్థిరమైన మరియు సమర్థవంతమైన రవాణా మార్గం. మన అత్యంత ప్రజాదరణ పొందిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ దేశంలో సమర్థవంతమైన మరియు సమర్థవంతమైన రవాణా విధానాన్ని అభివృద్ధి చేయడానికి ఆచరణీయ ప్రత్యామ్నాయంగా దేశంలోని అంతర్గత జలమార్గాలకు ఎల్లప్పుడూ అగ్ర ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రధాని యొక్క డైనమిక్ నాయకత్వంలో, మన ప్రభుత్వం ఒక దశాబ్దం లోపు ప్రపంచంలోని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా భారతదేశం యొక్క వృద్ధి పథాన్ని పెంచే దిశగా దేశంలోని మన గొప్ప వనరుల సమూహాన్ని ఎనేబుల్ చేయడానికి కృషి చేస్తోందన్నారు. ఈశాన్య భారతదేశం యొక్క వృద్ధి ఇంజిన్గా ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. ఈశాన్య జలమార్గాల సంక్లిష్టమైన మరియు డైనమిక్ మిశ్రమం దేశ నిర్మాణ వేగాన్ని పెంచడానికి మనకు అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుందని చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: గ్రామీణ వైద్యుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలంగాణ కమ్యూనిటీ పారామెడికల్ వైద్యుల ఐక్యవేదిక రాష్ట్ర సంఘం అధ్యక్షులు అశోక్ ఉక్కుల అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు సేవ చేస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో ఆర్ఎంపి పి.ఎం.పి లపై గౌ, సీఎం రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో ఆర్ఎంపీలను ఆదుకుంటామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి గ్రామీణ ప్రాంతాలు పనిచేసే వైద్యులకు ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు ట్రైనింగ్ ఇస్తూ సర్టిఫికెట్లు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేయడంతో తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ఉక్కుల ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో, మండలాల్లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన చారి, రామకృష్ణ, నాగేశ్వరరావు, నాయుడు., సలీం, మల్లేష్, వెంకటేశ్వరరావు,అజయ్, ముకరం, డయాగ్నోస్టిక్ సెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పరిమలరెడ్డి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి జ్ఞాపికను అందజేసిన మద్ది



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్ రెడ్డి కలిసి మంత్రి చిత్రపటాన్ని అందజేశారు. కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ ,చైతన్య రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,జైపాల్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## బిగ్ బాస్ ఓటీటీ 3లో నోరు జారిన లవ్‌కేష్

### – బూతులు సరి కాదంటూ నేటిజన్స్ విమర్శలు
### – సాయి కేతన్ రావు తల్లిపై దుర్భాషలు
### – బూతులు సరికాదంటూ నెటిజన్స్ విమర్శలు



Sai Ketan Rao & Lovekesh Kataria

హైదరాబాద్, మేజర్ న్యూస్: బిగ్ బాస్ ఓటీటీ 3లో లవ్‌కేష్ కటారియా నోరు జారారు. సాయి కేతన్ రావు తల్లిపై దుర్భాషలాడారు. ఇది తట్టుకోలేక సాయి కేతన్ రావు కోపానికి గురయ్యారు. దీంతో ఒక్క సారిగా హౌస్‌లో ఘర్షణ వాతావరణం నెలకొంది. రీసెంట్ ఎపిసోడ్‌లో ఒక రొటీన్ టాస్క్‌లో ఈ నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఇది వీక్షకులు, అభిమానుల మధ్య తీవ్రమైన చర్చకు దారితీసింది. సాయి కేతన్ రావు తల్లిని ఉద్దేశించి లవకేష్ కటారియా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఎవరూ హర్షించడం లేదు. అవమానకర వ్యాఖ్యలతో సాయి కేతన్ రావు కదిలిపోయారు. కుటుంబంతో ముఖ్యంగా తల్లితో తనకు ఉన్న అనుబంధాన్ని ఇది వెల్లడి చేసింది. ఆయన ప్రతిచర్య వ్యక్తిగత బాధను మాత్రమే కాకుండా.. తన ప్రియమైన వారి పట్ల తనకున్న ప్రేమను తెలియజేసింది. ఒక టాస్క్ మధ్య వాగ్వాదం చిలికి చిలికి గాలివానలా మారింది. లవ్‌కేష చేసిన తప్పు బిగ్ బాస్ హౌస్‌లోనూ సోషల్ మీడియా వేదికపైనా విమర్శకులకు గురయ్యింది. లవ్‌కేష ప్రవర్తన పట్ల వీక్షకులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులపై ఇటువంటి వ్యాఖ్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఉద్రిక్త వాతావరణం ఉన్నప్పటికీ ఈ పరిస్థితిపై సాయి కేతన్ రావు స్పందించిన తీరుపై అభిమానులు, వీక్షకుల నుంచి విపరీతమైన మద్దతు లభించింది. మాటలతో దాడి గౌరవంగా చేయడం, అది కూడా తల్లి పట్ల ఉన్న ప్రేమను వ్యక్తం చేయడంతో ప్రశంసలు లభిస్తున్నాయి. సాయి కేతన్ రావుకి సంఘీభావం తెలుపుతూ సోషల్ మీడియాలో సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. వీక్షకులు ఆయనకు మద్దతుగా ర్యాలీ చేయడంతో హ్యాష్‌ట్యాగ్‌లు విస్తృతంగా ట్రెండ్ అవుతున్నాయి. ఈ వివాదం రియాలిటీ టీవీ షోలలో గౌరవప్రదమైన ప్రవర్తనపై విస్తృత చర్చకు దారితీసింది. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సంయమనంతో వ్యవహరించాలని,భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని తెలుపుతున్నారు. ఈ విషయంలో సాయి కేతన్ రావుకు అపూర్వమైన మద్దతు లభించింది. ఇంతలో బిగ్ బాస్ హౌస్‌లో విశాల్ (కంటెస్టెంట్, లవ్ స్నేహితుడు) లవ్‌కేష్ తప్పు చేశాడని అంగీకరించారు. దీని గురించి లవ్‌కేష్ కు వివరించారు. మరుసటి రోజు ఉదయం లవ్‌కేష్ సాయి కేతన్‌కి క్షమాపణ చెప్పారు. కానీ సాయి మాట్లాడటానికి నిరాకరించారు. వారిద్దరి మధ్య సయోధ్య కుదర్చడానికి హౌస్‌మేట్స్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇక బయట ఉన్న వ్యక్తులు సోషల్ మీడియాలో సాయి కేతన్‌ను అవమానకరమైన వ్యాఖ్యలతో అనవసరంగా చాలా పెద్దది చేస్తున్నారు. లవ్‌కేష్ స్నేహితుడు లక్ష్య్ కౌశిక్ సాయి కేతన్ రావుపై బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. ఒక వీడియోలో లక్ష్య్ కౌశిక్ సాయి కేతన్ రావుపై విరుచుకుపడ్డారు. స్నేహితుడు ఎల్విష్ యాదవ్ ప్రొఫైల్ ద్వారా లక్ష్య్ తీసుకున్న ఈ వైఖరి ఆందోళన కలిగిస్తుంది. లవ్‌కేష్ చేసిన అవమానానికి సాయి కేతన్ రావు చర్య సహజ ప్రతిస్పందన. దీనిపై లవ్‌కేష్ మద్దతుదారులు ఇలా ప్రవర్తించడం సరికాదు. మరో వైపు సాయి కేతన్ రావు ఒత్తిడిలోనూ సంయమనంతో వ్యవహరించారు. ఎలాంటి బెదిరింపులు చేయలేదు. స్థిరంగా ఉన్నారు. ఈ విషయంలో సాయి ప్రవర్తన వీక్షకుల నుంచి ప్రశంసలు పొందింది.

## హైదరాబాద్‌లో ఆగస్టు 3న ఫిల్మ్‌ఫేర్ అవార్డులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : అత్యంత ప్రతిష్ఠాత్మక ఫిలింఫేర్ అవార్డులు ఆగస్టు 3వ తేదీన హైదరాబాద్లోని జేఆర్సీ కన్వెన్షన్స్, ట్రేడ్ ఫెయిర్స్ లో జరగనున్నాయి. ఈ వేడుకలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం సినిమాల్లోని అత్యుత్తమ వ్యక్తులను సత్కరించనున్నారు. కమర్ ఫిల్మ్ ఫ్యాక్టరీతో కలిసి 69వ శోభా ఫిల్మ్ఫేర్ అవార్డ్స సౌత్ 2024 ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ట్రోఫీని సినీ నటులు మాళవిక మోహనన్, రుక్మిణి వసంత్, ఫిల్మ్ఫేర్ చీఫ్ ఎడిటర్ జితేష్ పిళ్లై, శోభా లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సుమీత్ చుంఖారే, కమర్ ఫిల్మ్ ఫ్యాక్టరీ కమర్ డీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరల్డ్వైడ్ మీడియా డైరెక్టర్, జెడ్ఈఎన్ఎల్ బీసీసీఎల్ టీవీ, డిజిటల్ నెట్వర్క్ సీఈవో రోహిత్ గోపకుమార్ మాట్లాడుతూ తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ సినిమాలు సృజనాత్మకతతో ప్రేక్షకులను ఆకట్టుకునేలా చేయడం ద్వారా మమ్మల్ని తీవ్రంగా ప్రభావితం చేశాయన్నారు. ఈ సందర్భంగా శోభా లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ ఆఫీసర్ సుమీత్ చుంఖారే మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఫిల్మ్ఫేర్ అవార్డులతో భాగస్వామ్యం పట్ల సంతోషంగా ఉందన్నారు. అనేక దశాబ్దాలుగా శోభా, ఫిల్మ్ఫేర్ రెండు కలిసి సాగుతున్నాయని తెలిపారు. మా భాగస్వామ్యం విలువలకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా కమర్ ఫిల్మ్ ఫ్యాక్టరీ కమర్ డీ మాట్లాడుతూ ఫిల్మ్ఫేర్ అవార్డ్స సౌత్లో భాగం అయినందుకు థ్రిల్గా ఉన్నామన్నారు. ఇది సౌత్ ఇండియాలో సినిమాటిక్ ఎక్సలెన్స్ ఐకానిక్ వేడుక అన్నారు.

## బాలు ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ. ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 496 కోట్ల సేకరణ...

BALU FORGE

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రముఖ ప్రెసిషన్ ఇంజనీరింగ్ మరియు మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ బాలు ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ. 496.80 కోట్లు ఈక్విటీ షేర్ల ప్రిఫరెన్షియల్ ఇష్యూ మరియు పూర్తిగా కన్వర్టబుల్ వారెంట్ల కలయికతో దాని తయారీ సామర్థ్యం మరియు భారతదేశాన్ని ఆత్మనిర్భర్ లేదా రక్షణ, రైల్వే మరియు ఏరోస్పేస్ రంగాలలో స్వావలంబన చేయడంలో తన పాత్రను పోషించే సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి మరియు విక్షిత్ భారత్ దృష్టిని వాస్తవంగా మార్చే లక్ష్యంగా చేసుకొని ఈ నిధుల సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. 10
రూ. ముఖ విలువ కలిగిన 45,00,000 ఈక్విటీ షేర్ల జారీకి బోర్డు ఆమోదం తెలిపింది. 10 ఒక్కొక్కటి ప్రీమియం ధర రూ. 350 ఈక్విటీ షేర్కి మొత్తం రూ. ప్రమోటర్ కాని పబ్లిక్ కేటగిరీ పెట్టుబడిదారులకు ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా 162,00,00,000. ప్రమోటర్ కాని పబ్లిక్ కేటగిరీ పెట్టుబడిదారులకు 63,00,000 పూర్తిగా కన్వర్టబుల్ వారెంట్లు మరియు ప్రమోటర్ కేటగిరీకి 30,00,000 పూర్తిగా కన్వర్టబుల్ వారెంట్లను ప్రతి వారెంట్కి రూ.360 ఇష్యూ ధరతో జారీ చేయడానికి బోర్డు ఆమోదించింది.
రక్షణ మరియు ఏరోస్పేస్ భాగాల రంగంలో ప్రత్యేక ఇంజినీరింగ్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడానికి ప్రత్యేక ఆర్.అండ్ డి కార్యక్రమాలను చేపట్టేందుకు బి.ఎఫ్.ఐ.ఎల్ ఎక్కువగా నిధులను వినియోగించుకుంటుంది.
నిధుల సమీకరణపై వ్యాఖ్యానిస్తూ, బాలు ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ హోల్–టైమ్ డైరెక్టర్ మిస్టర్ త్రిమాన్ చందోక్ మాట్లాడుతూ, తదుపరి దశ వృద్ధికి నాంది పలికేందుకు మా తయారీ సామర్థ్యాన్ని మరింత వైవిధ్యపరిచే మా వ్యూహంలో నిధుల సమీకరణ ఒక భాగం. మేక్ ఇన్ ఇండియా ద్వారా రక్షణ, ఏరోస్పేస్ మరియు రైల్వేలలో స్వదేశీ తయారీని ప్రోత్సహించే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మా ప్రయత్నాలు మా వాటాదారులకు స్థిరమైన విలువను పెంచడానికి మరియు సామర్థ్యాన్ని పెంపొందించడానికి బలమైన మరియు ప్రగతిశీల తయారీ ఫ్రేమ్వర్క్ను నిర్మించడంపైనే ఉంటాయి. .

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV METRO-POLITAN MAGISTRATE: R.R. DISTRICT : AT HAYATHNAGAR
O.S.No. 475 of 2024
Between:
V. Krishna Kumari and others .....Plaintiffs
AND
The Tahsildar, Abdullapurmet Mandal, and another ...Defendants
NOTICE FOR APPEARANCE
To
All concerned
That the above named plaintiffs have filed the above suit against defendants for Declaration of legal heirs cum successors of the deceased in respect of below mentioned schedule property and the suit is posted to 31-07-2024 for hearing. As such if any person/persons is interested in contesting the above Suit, he/they are hereby informed to appear before the above the Hon'ble Court at 10.30 a.m., on 31-07-2024 either in person or through your Advocate duly instructed by you. otherwise, the matter will be decided as per Law.
A- SUIT SCHEDULE OF PROPERTY
All that part and parcel open land bearing Plot No.121 admeasuring 200 Sq. yards or its equivalent to 167.23 Sq. Meters in Survey No.272 and 273 situated at Pedda Amberpet village, Abdullapurmet Mandal, (erstwhile Hayathnagar Revenue Mandal), Ranga Reddy District, and bounded by: North : 25' Feet Wide Road, South : Plot No.132, East : Plot No.122 West : Plot No.120
B- SUIT SCHEDULE OF PROPERTY
All that part and parcel open land bearing Plot No.120 admeasuring 200 Sq. yards or its equivalent to 167.23 Sq. Meters in Survey No.272 and 273 situated at Pedda Amberpet village, Abdullapurmet Mandal, (erstwhile Hayathnagar Revenue Mandal), Ranga Reddy District, and bounded by:North : 25' Feet Wide Road South : Plot No.133 East : Plot No.121 West : Plot No.119
(By order of the Court)
T. ESHWAR GOUD, Advocate
# Plot No.278, Shantinagar, Hayathnagar, R.R. District.
Mobile No. 8297197166

# పాఠశాలలో సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తా

## కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీలోనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల బదిలీ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాదావుగా 11 సంవత్సరాల విద్యార్థులకు సేవలు అందించిన టువంటి ప్రధానోపాధ్యాయులు, బి జయరాజు, ఉపాధ్యాయులు జి. ఆంజనేయులు, పి. విజయ కుమారి, ఏ. సునీత, ఏ. ముకుందా రెడ్డి, పిఎస్ సబిత, ఎంన్.స్రాఎజనా ఉపాధ్యాయులను శాలువతో సత్కరించారు. అదేవిధంగా పాఠశాల లో నూతనంగా వచ్చిన ప్రధాన ఉపాధ్యాయులు ఇందిరా, ఉపాధ్యాయులు సంధ్యారాణి చంద్రారాణి తదితరులకు స్వాగతం పలికారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గత 11 సంవత్స రాలుగా ప్రధానోపాధ్యాయులు స్కూల్ కమిటీ బాధ్యతలు నిర్వహించి పాఠశాల అభివృాఎద్ధికి కృాఎషి చేశారని అన్నారు. కొత్తగా వచ్చిన ప్రధాన ఉపాధ్యాయులు కమిటీ పాఠశాలలోని పలు సమస్యలను మాకు తెలిపితే పాఠశాల అభివృాఎద్ధి కొరకు సంబంధిత అధికారుల దృాఎష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా శక్తివంచన లేకుండా కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దండు సాయి కిరణ్ మిత్రబృందం

- పార్టీ సిద్ధాంతాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలోకి ... దండు సాయికిరణ్
- పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తాం.. దండు కిరణ్ మిత్ర బృందం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్దన్ రెడ్డి మరియు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అద్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో దండు సాయి కిరణ్, మిత్రబృాఎందం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి సాయికిరణ్ బృాఎందానికి కాంగ్రెస్ కండువా కాఫీ పార్టీలోకి ఆహ్వానించారు. బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ అందులో ముఖ్యంగా యువత అలాంటి యువత ముందుకు వస్తున్న వస్తున్నందుకు పార్టీకి మరింత బలోపేతం చేకూరుతుందని తెలియ జేశారు. అనంతరం దండు సాయికిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ చేపడుతున్న అభివృాఎద్ధిని పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ మేము కూడా భాగమై ఉండాలని ఉద్దేశంతో మా యూత్ అందరం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీని మా యూత్ ఆధ్వర్యంలో మరింత ముందుకు తీసుకెళుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దండు కిరణ్ తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తులు రాయపాటి వెంకటేష్, అజయ్, కృాఎష్ణ, సురేష్, అమర్, శ్రీను, శేఖర్, ప్రకాష్ , కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి తూము వేణు పుష్పారెడ్డి కోప్పి శెట్టిదినేష్ శ్రీకాంత్ పటేల్ శివ కుక్కల రమేష్ జాంగిర్ అస్లాం మాధురి రాము చున్ను పాష నయీామ్ నజీర్ ఆయాజ్ అబ్దుల్లా ర్ష్మే సంధ్య రేణుక తదితరులు పాల్గొన్నారు,

# చెరువులు శుభ్రం చేసే విషయంలో సిబ్బంది మరింత శ్రద్ధగా పని చేయాలి

## జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి



మాదాపూర్,మేజర్ న్యూస్ : చెరువులు శుభ్రం చేసే విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది మరింత శ్రద్ధగా పని చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి సూచించారు. గురువారం కొత్తగూడ కూడళ్లు,మస్జీద్ బండ, కొండాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి ప్రాంతాలలో జడ్సీ ఉపేందర్రెడ్డి పర్యటించి పారిశుద్ధ్య పనులతో పాటు రహదారులను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థాలను వెను వెంటనే తొలగిం చాలని అందులో ఎటువంటి నిర్లక్ష్యం వద్దని స్పష్టం చేసారు. చెరువులలో వాటర్ హైసియంత్ గుర్రపు డెక లేకుండ చూడాలని సీనియర్ ఏంటమోలజీ అధికారిని సంధ్యను ఆదేశించారు. అదేవి. దంగా గోపన్ పల్లి ఫ్లైఓవర్ నీ పరిశీలించి పనులు వేగవంతం చేయాలని డిసి రజినీ కాంత్,అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్లు నీ ఆదేశించారు. జడ్సీ మాట్లాడుతూ కూడళ్ల నిర్వహణను మరింతగా మెరుగు పరచాలని, రహదారుల పక్కన ఇసుక మట్టి పేరుకొనకుండా ఎప్పటికవుడు శుభ్రం చేయాలని సూచించారు. సర్కిల్లో డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు పర్యవేక్షక అధికారులు రోజువారీ పారిశుద్ధ్య పనులను పరిశీలించాలని, ఎటువంటి లోటు ఉన్నా తక్షణ సవరణ చర్యలు చేపట్టాలని జడ్సీ ఉపేందర్రెడ్డి పేర్కొన్నారు. జడ్సీ వెంట డీసీ రజినీకాంత్ రెడ్డి, ఏ ఏంఓ హెచ్ డా.నగేష్,యుబిడి మేనేజర్ విక్రమ్ ఇతర అధికారులు పాల్గొన్నారు



# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::మూసారాంబాగ్ డివిజన్ లో సీసీ రోడ్డు పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. అలాగే డివిజన్లోని ఆలయాలను వద్ద సౌకర్యాల దృాఎష్టి లో ఉన్న పనులను దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించడం జరిగింది. సీసీ రోడ్డు పనులను బోనాల పండుగ ఉత్సవాల్లో పు పనులన్నీ పూర్తి అయ్యేలాగా చూడాలని కాంట్రాక్టు మరియు అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ఇన్స్పెక్టర్ సత్తిరెడ్డి, సెట్ ఇంజనీర్ ఏడుకొండలు, సంతోష్, బాలరాజు, శ్రీకాంత్, సురేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు...

# విభోర్ ప్లాంట్ సామర్థ్యం రెట్టింపు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : మహబూబ్నగర్లో ఉన్న ప్లాంట్ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తున్నట్లు విభోర్ స్టీల్ ట్యూబ్స్ ప్రకటించింది. ఈ యూనిట్లో కొత్తగా జీఐ(గల్వానీజింగ్ ఐరన్) యూనిట్ను ప్రారంభించడం వల్లనే ఈ ప్లాంట్ కెపాసిటీ 24 వేల టన్నుల నుంచి 48 వేల టన్నులకు చేరుకున్నదని కంపెనీ ఎండీ విభోర్ కౌశిక్ తెలిపారు. ఈ ప్లాంట్ సామర్థ్యం రెట్టింపు చేయడంతో దేశవ్యాప్తంగా కస్టమర్లకు అందించడానికి వీలు పడనున్నదని, భవిష్యత్తులో ఈ యూనిట్ స్టీల్ ట్యూబ్స్, పైప్స్ ఇండస్ట్రీకి కేంద్ర బిందువుగా మారుతున్నదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. హర్యాన కేంద్రంగా సేవలు అందిస్తున్న వీఎస్టీఎల్కు దేశవ్యాప్తంగా మహారాష్ట్రలో, తెలంగాణలో ప్లాంట్లు ఉన్నాయి. ఈ రెండు యూనిట్లతో ఏటా 2.21 లక్షల టన్నులను ఉత్పత్తి చేస్తున్నది. అలాగే ఒడిశాలో ఏర్పాటు చేయతలపెట్టిన ప్లాంట్ అందుబాటులోకి వస్తే మొత్తం సామర్థ్యం 3.41 లక్షల టన్నులకు చేరుకోనున్నది.

## విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై దృష్టిపెట్టిన నారాయణ

హైదరాబాద్, 18 జూలై 2024: 40 ఏళ్ళ సుధీర్ఘ విద్యా ప్రస్థానంలో లక్షలాది విద్యార్థుల కలలను సాకారం చేసిన నారాయణ, ఇప్పుడు విద్యార్థుల మానసిక ఆరోగ్యంపైనే ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టింది. కేవలం చదువే కాకుండా విద్యార్థులకు ఎదురయ్యే మానసిక సమస్యలను సమర్థవంతంగా అధిగమించేలా చర్యలు చేపట్టింది. తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎలా నడచుకోవాలి ? వారి మానసిక ఆరోగ్యాన్ని దృాఎఢంగా ఎలా తీర్చిదిద్దాలి ? అనే అంశాలపై నిపుణులచే లోతుగా చర్చించి అవసరమైన సలహాలు, సూచనలతో యూట్యూబ్ వేదికగా మొదటి సీజన్లో మొదటి ఎపిసోడ్ను గైడ్కాస్ట్ పేరుతో రిలీజ్ చేసింది నారాయణ. దీనిలో భాగంగా విద్యార్థుల మానసిక స్థితి, దానిపై ప్రభావం చూపే అంశాల గురించి లోతుగా చర్చించి వాటిని అధిగమించేందుకు విలువైన సలహాలు,సూచనలు అందించడం జరిగింది. అంతే కాకుండా విద్యార్థి రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నిపుణుల సూచనలు అందించడం జరిగింది. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి నారాయణ దిశా కార్యక్రమాన్ని ప్రారంభించింది, 2017లో (శ్రీమతి విజయలక్ష్మి నేతృాఎత్వంలో మొదలైన ఈ కార్యక్రమం గణనీయమైన సేవలు అందిస్తోంది. 100 మందికి పైగా మనస్తత్వ వేత్తలతో, 283 పాఠశాలలు మరియు 279 కళాశాలల్లో దిశ సేవలు అందించింది. సంవత్సరానికి 3,500 లకు పైగా విద్యార్థులతో ముఖాముఖి చర్చలు నిర్వహించింది. గత సంవత్సరం 800,000 మంది విద్యార్థులకు మద్దతుగా నిలిచింది. సుమారు 15,000 మందికి వ్యక్తిగతంగా సేవలు అందించింది. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ పి.సింధూర నారాయణ మాట్లాడుతూ నారాయణ విద్యా ప్రమాణాల్లో విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు నారాయణలో పిల్లల అకడమిక్ పనితీరు ఎంత ముఖ్యమూ వారి మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం అని నమ్ముతున్నామని తెలిపారు. గైడ్కాస్ట్ అనేది ప్రతి విద్యార్థికి విద్యా పరంగానే కాకుండా వ్యక్తిగతంగా మానసిక పరిణతికి, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించటంలో ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు.

# భారతీయ వైమానిక దళంతో గీతం అవగాహన

## అర్హులైన విద్యార్థులకు రాయితీపై సీట్లు, పరిశోధనల్లో గీతమ్‌కు చేయూత



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: భారతీయ వైమానిక దళం (ఇండియన్ ఎయిర్ ఫోర్స్- ఐఏఎఫ్)లో పనిచేసే వారి పిల్లల విద్యకు మద్దతుగా గురువారం రోజు భారత వాయుసేనతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది.ఐదేళ్ల పాటు అమలులో ఉండే ఈ ఒప్పందం ప్రకారం,అర్హులైన విద్యార్థుల విద్యకు వివిధ రాయితీలను గీతం కల్పించడంతో పాటు గీతం చేపట్టే పరిశోధనలకు ఐఏఎఫ్ సహాయ సహకారాలను అందించనుంది.ఈ ఒప్పందం ప్రకారం, భారత వైమానిక దళ సిబ్బంది యొక్క వితంతువులు ,పిల్లల కోసం నీట్ యూజ్ ద్వారా ప్రవేశాలతో ఒక మెడికల్ (ఎంబీబీఎస్)సీటు కేటాయిస్తోంది.దీనికి అదనంగా , బీటెక్ ప్రోగ్రామ్ లో అర్హత ఉన్న విద్యార్థులకు ఎనిమిది ఇంజనీరింగ్ సీట్లు కేటాయించి, ప్రతిభ ఆధారంగా 50 శాతం వరకు ట్యూషన్ ఫీజులో రాయితీ కల్పిస్తున్నారు. పైన పేర్కొన్న రాయితీల తో పాటు,ఐఎఎఫ్ సిబ్బంది యొక్క వితంతువులు ,పిల్లల కోసం కోర్ ఇంజనీరింగ్ బ్రాంచీలలో 20 సీట్లలో ప్రాధాన్యతా ప్రవేశాలను విశ్వవిద్యాలయ యాజమాన్యం పరిగణనలోకి తీసుకోనుంది. ఇవేగాక, గీతమ్ లో అందుబాటులో ఉన్న ఉపకార వేతనాల (స్కాలర్ షిప్) కోసం కూడా వారు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఈ అవగాహనా ఒప్పందంపై ఎయిర్ వెస్ట్ మార్షల్ రాజీవ్ శర్మ, గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి. ప్రొఫెసర్ డీ.ఎస్.రావు సంతకాలు చేయగా, ఎయిర్ కమొడోర్ పంకజ్ జైన్, గ్రూప్ కెప్టెన్ (ఎడ్యుకేషన్) రచనా జోషి, గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ నీ.ఆర్. శాస్త్రాలు సాక్షులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా రాజీవ్ శర్మ మాట్లాడుతూ,గీతం విశ్వవిద్యాలయం అంతర్ నిభాగ, పరిశోధన-ఆధారిత విద్యా వాతావరణాన్ని ప్రోత్సహిస్తోందని ప్రశంసించడమే గాక, ఈ భాగస్వామ్యానికి కృత్ఞతలు తెలియజేశారు. భారతీయ వాయుసేనలో చేరడాన్ని విద్యార్థులు ఒక కెరీర్ ఎంపికగా పరిగణించాలని సూచించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సీహెచ్. అఖిలేష్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. దాదాపు 25 నుంది అధికారులతో కూడిన ఐఏఎఫ్ బృందం,పలువురు అధ్యాపకులు ,విద్యార్థులు ఈ అవగాహన. ఒప్పందంపై సంతకం చేసే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో మాధవ నాగర్ కాలనీ లో రూ.93 లక్షల జిహెచ్ఎంసి నిధులతో మంజూరైన సి.సి రోడ్ పనులను జిహెచ్ఎంసి అధికారులు, కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన వంగ మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు లెవల్ మరియు వాల్ టు వాల్ సీసీ రోడ్డు వేయాలని నాణ్యతతో కూడిన రోడ్లు, డ్రైనేజీలు, నూతన వసతులతో డివిజన్ ను ఎంతగానో అభివృాఎద్ధి చేసుకున్నామని, అలాగే కాంట్రాక్టర్ కి నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ నాణ్యత పరిమాణాలలో ఏమాత్రం తగ్గకుండా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కాలనీ సభ్యులు మణిపాల్ రెడ్డి, అనసూయ, శంబుప్రసాద్, మోహన్ రెడ్డి, ముత్యాలు, జంగయ్య, కోదండ రామారావు, పాండయ్య, పర్వత్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, వానం రెడ్డి, చంద్ర నాయక్ పాల్గొన్నారు.

# మనువాదుల కౌగిలిలో ఎమ్మార్పీఎస్ వర్గీకరణ నలుగుతున్నది

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జాతీయ సదస్సు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన నాయకులతో కలిపి ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు విశిష్ట అతిథులుగా ఆల్ ఇండియా ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లాం ఉద్దీన్, దక్షిణాది రాష్ట్రాల రాజకీయ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ లు పాల్గొన్నారు. తెలంగాణ ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ ఓదేలు మాదిగ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఏపీ ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఏతుకూరి విజయ్ మాదిగ, కో కన్వీనర్ ఆర్యన్ రాజు మాదిగ, ఉత్తరాంధ్ర జిల్లాల నాయకులు వల్లూరి నాని మాదిగల తో కలిసి ఆయన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ.. మాదిగ వర్గీకరణ పోరాటం 30 ఏండ్లుగా సాగుతూనే ఉందన్నారు. 1994లో మొదలైన ఉద్యమం ప్రస్తుతం ఒక నేత కారణంగా స్వార్థాలకు బలైపోతుందని అన్నారు. మతి లేని గతి తప్పిన నిర్ణయాలతో మాదిగలు రాజకీయంగా వెనకబాటుకు గురయ్యారని ఆవేదన చెందారు. ఈ వర్గీకరణను మనువాదుల చేతుల్లో పెట్టి పబ్బం గడువుకుంటున్నాడని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాలు దక్షిణ భారతదేశంలో ఉన్న మాదిగలు మనువాదులు కాదు అంబేద్కర్ వాదులను ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మాదిగల సంక్షేమం రిజర్వేషన్ల వర్గీకరణ రాజకీయ రంగాల్లో మాదిగల వాటాకై పోరాటాలు చేసేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ... భవిష్యత్ వర్గీకరణ ఉద్యమం బలంగా ఉండాలంటే గ్రామస్థాయి నుంచి సంఘం పటిష్టంగా ఉండాలని అన్నారు. దీనికోసం కమిటీలను బలంగా నిర్మించి భవిష్యత్తులో పటిష్టమైన ఉద్యమాలు చేపట్టాలని కోరారు. అనంతరం భవిష్యత్ ఎమ్మార్పీఎస్ ఉద్యమ కార్యాచరణ పై ప్రతిష్ట తీర్మానాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమంలో భీమ లింగ మాదిగ, బెల్లంకొండ గోపి మాదిగ, వైయస్ రాజు మాదిగ ,గోవిందు నరేష్ మాదిగ, ఎర్రోళ్ల జగన్ మాదిగ ,ధర్మేంద్ర మాదిగ, శ్రీనివాస్ మాదిగ, బుజ్జమ్మ మాదిగ, సుమతి మాదిగ, కుమారి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రచార కార్యదర్శిగా వీరమల్ల కేశవరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రచార కార్యదర్శిగా వీరమల్ల కేశవరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు జి.ఆనంద్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు సామ రంగారెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవికుమార్ యాదవ్, రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు ఎల్. నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కోకన్వీనర్ రాఘవేందర్రావు, మణి భూషణ్ సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో అధికారులతో కలిసి పర్యటించిన కార్పోరేటర్ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తా

## మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేస్- 1 లో జిహెచ్‌ఎమ్‌సి జోనల్ కమీషనర్ హేమంత్‌కేశవ్ పాటిల్, హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్య, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిలు కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పర్యటించారు. కాలనీ వాసులు కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులకు ప్రత్యక్షంగా చూయించారు. కాలనీలో ప్రదానంగా పార్కింగ్, రోడ్లు, వీధి దీపాలు, కరెంటు స్థంబాలుర ఏర్పాటు చేయాలని, పార్క్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి సమస్య పరిష్కారానికి కృషి చేయడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని, డివిజన్, కాలనీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమీషనర్‌ను కోరారు. అనంతరం కార్పోరేటర్ జోనల్ కమీషనర్‌ను కప్రాయి చెరువు కట్ట సుందరీకరణ చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమీషనర్ త్వరలోనే ఒకటొకటిగా డివిజన్‌లోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి సుబర్చల, ఇఇ రమేష్‌బాబు, ఎసిపి పావని, డిఇ దామోదర్‌రావు, ఎలక్ట్రికల్ ఎడి రామచంద్రయ్య, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్‌గౌడ్, ఎఇ వెంకట్రావు, రఘుణధీర్, స్ట్రీట్‌లైట్ ఎఇ జగన్నాధం, డిడిఇ లావణ్య, ఎంటమాలజీ ఎఇ రవీందర్‌రెడ్డి, టిపిఎస్ మన్సూర్, యుబిడి మేనేజర్ మేధ, విఒ యాదగిరి, ఎఇ నరేందర్, వాటర్‌వర్క్స్ మేనేజర్ సిరివెన్నెల, భవ్యరెడ్డి, కాలనీ అధ్యక్షులు పురుషోత్తమరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, దుర్గాసాయి నగర్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, శ్రీరామ్‌నగర్ కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, సెక్రటరీ దన్‌రాజ్, ఉపాధ్యక్షులు నవీన్‌కుమార్, జాయింట్‌సెక్రటరీ వెంకట్‌రెడ్డి, ట్రెజరర్ రాములు, కల్చరల్ సెక్రటరీ రవికిరణ్‌రెడ్డి, కాలనీ సభ్యులు అలెగ్జాండర్, నారాయణ, నర్సిరెడ్డి, ప్రభాకర్, సత్యనారాయణ, సద్గురు రావు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ గా ఎన్నికైన శివసేన రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , మద్ది చైతన్య రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలు కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# పిల్లలు లేని తల్లిదండ్రులు తెలుగు రాష్ట్రాల్లో ఉండకూడదు

- ఫెర్టీ 9 ఆధ్వర్యంలోఘనంగా ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం
- టుగెదర్ ఇన్ ఐవిఎఫ్ ప్రచార లోగో ఆవిష్కరణ
- ఫెర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సంతానలేమి పట్ల ప్రజల్లో అవగాహన పెరగాలని, పిల్లలు లేని తల్లిదండ్రులు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉండకూడదు అనేదే తమ ఉద్దేశమని ఫర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి అన్నారు. ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టుగెదర్ ఇన్ ఐ వి ఎఫ్ ప్రచార లోగోను డాక్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి మాట్లాడారు.. మెడికల్ రంగంలో సంభవించిన విప్లవాత్మకమైన మార్పుల వలన సంతానం లేని తల్లిదండ్రులు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. సంతానలేమికి దంపతులు ఇద్దరిలో సమస్యలు ఉంటాయనే విషయాన్ని వారు గుర్తించాలన్నారు. మెడికల్ రంగంలోని ఐ వి ఎఫ్ ద్వారా సంతానం పొందే అవకాశం ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. ఈ ఐ వి ఎఫ్ పద్ధతి ప్రజలందరికీ తెలిసే విధంగా ఫెర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా విస్తృతమైన అవగాహన ప్రచారాన్ని కల్పిస్తున్నామన్నారు. వీధి నాటకాలు, మ్యూజిక్ ఆఫ్ హోప్ పేరుతో ఫెర్టి 9 ట్యూన్ ను ప్రజలకు పరిచయం చేస్తున్నామని అన్నారు. టుగెదర్ ఇన్ ఐ వి ఎఫ్ ప్రచారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అంతట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో దాదావు 28 మిలియన్ల జంటలు సంతాన ఉత్పత్తి సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. దీనికి కారణం విభిన్నమైన జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిడి, ఊబకాయం, ఇతర వైద్య పరిస్థితిలే అన్నారు. వంధ్యత్వ సమస్యలు రాను రాను సమాజంలో పెరిగిపోతున్నాయని అన్నారు. తాము రెండు తెలుగు రాష్ట్రాలలో ఐవిఎఫ్ ని మరింత అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ముందుకు పోతున్నట్లు డాక్టర్ జ్యోతి సి బుడి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మెడికల్ డాక్టర్లు, ఇతర హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హామీని మరిచిన ప్రభుత్వంపై పోరాట సైరన్ మోగించిన రెండవ ఏఎన్ఎంలు

- రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసేవరకు పోరాటం ఆగదు
- కమీషనర్ కార్యాలయం వద్ద భారీ ధర్నా
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న  ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 17 సంవత్సరాలుగా నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేసే అంతవరకు ఏఐటియుసి పోరాడుతూనే ఉంటుందని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ వెల్లడించారు. రెండవ ఏఎన్ఎం లను బే షరతుగా రెగ్యులర్ చేయాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని , పిఆర్సి బకాయిలను వెంటనే విడుదల చేయాలని, యాప్ లను మెర్జ్ చేసి పని ఒత్తిడి తగ్గించాలని తదితర డిమాండ్స్ తో ఏఐటియుసి ఆధ్వర్యంలో గురువారం ఎన్ హెచ్ ఎం కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో వీళ్లను రెగ్యులర్ చేయాలని ఎన్నోసార్లు పోరాటం చేసామన్నారు. గత సంవత్సరం ఆగస్టు నెలలో జరిగిన సమ్మె సందర్భంగా ప్రస్తుత అధికార పక్ష నాయకులు అప్పుడు ప్రతిపక్షంలో ఉండి సమ్మె శిబిరాలను సందర్శించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మిమ్మల్ని కచ్చితంగా రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యేలను, ఎంపీలను , మంత్రులను కలిసామని, చివరికి ప్రజా భవన్ కు వెళ్లి సీఎం ఓలో కూడా వినతి పత్రాలు ఇచ్చామన్నారు. ప్రభుత్వం వైపు నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో నేడు ధర్నాకు దిగాల్సి వచ్చింది అన్నారు. రెండవ ఏఎన్ఎంల ఏ  సమస్యలు పరిష్కరించే అంతవరకు ఏఐటియుసి  విశ్రమించబోదన్నారు. రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర గౌరవ  అధ్యక్షులు తోట రామాంజనేయులు మాట్లాడుతూ.. గత సంవత్సరంలో సమ్మె చేసినప్పుడు ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని ,ఇంతవరకు ఆ కమిటీనీ సమావేశం పరచలేదన్నారు. పరీక్ష రాయటానికి అవకాశం లేనటువంటి 53 ఏండ్లు దాటిన ప్రతి వారికి రిటైర్మెంట్ అయ్యే సమయంలో రూ. 5 లక్షలు లైఫ్ టైం గ్రాట్యుటీ  నీ అందించాలన్నారు. యుపిఎస్సి లో పనిచేసే ఏఎన్ఎంలు అధిక పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. పిహెచ్సి లలో, యూపీఎస్సీలలో ఓకే ఏఎన్ఎం పనిచేస్తున్న సబ్ సెంటర్ కు అదనంగా రూ.10 వేల  వేతనాన్ని చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రూ.10 లక్షల  హెల్త్ ఇన్సూరెన్స్, రూ.10 లక్షల  లైఫ్ ఇన్సూరెన్స్ అందించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెండవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయిని శ్యామల,  రాష్ట్ర సహాయ కార్యదర్శిలు  పి పద్మ, పి జయమ్మ, ఉపాధ్యక్షురాలు హారతి, రాష్ట్ర నాయకు రాళ్లు ,  రాజేశ్వరి, గుణవతి , తమ్మిశెట్టి జయమ్మ, యధాలక్ష్మి, పాయం సరోజ, పాయం బాలనాగమ్మ , భూక్యా జ్యోతి, సరిత, సావిత్రి, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  రైతు రుణమాఫీ చేసి చూపించాడు



మియాపూర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు రుణమాఫీ లో భాగంగా లక్ష లోపు ఉన్న రైతు రుణాల మాఫీ చేయడం జరిగిందిఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ లో పీసీసీ ప్రతినిధి సత్యం రావు ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జంగ భరత్ గాంధీ రెడ్డి మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతులకు జరిగిన అన్యాయాన్ని ఎండగడుతూ రైతు రుణమాఫీ దళితులకు మూడు ఎకరాల భూమి జాబ్ క్యాలెండర్ డబుల్ బెడ్ రూమ్ ల విషయంలో ప్రజలని మోసం చేసి వారి కుటుంబ అభివృఎద్ధి తప్ప తెలంగాణ సమాజాన్ని ఏనాడు పట్టించుకోలెదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వైస్ చైర్మన్ జమీర్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ మియాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఇలియాస్ షరీఫ్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నడిమింటి కృష్ణ సేవాదల్ అధ్యక్షులు శేఖర్ సీనియర్ నాయకులు లతీఫ్ మోయిన్ సత్తార్ జాహీర్ యూత్ కాంగ్రెస్ నాయకులు అసిఫ్ పటేల్ ఖాజామేరాజ్ తోస కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# అభినందన



సింగిడి వ్యవస్థాపకులు డీఆర్కే విశ్వకర్మ తో కలసి మలేషియా కళాకారుల బృందం రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ను కలిసారు. కళాకారులను మంత్రి అభినందించారు,
**-ముషీరాబాద్/ రవీంద్రభారతి,మేజర్న్యూస్**

## సమస్యల పరిష్కారం కోసం మంత్రులను కలిసిన బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ నేతలు





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని రెస్టారెంట్ మరియు బార్ లలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లను రెస్టారెంట్ మరియు బార్ ఓనర్స్ అసోసియేషన్ నేతలు గురువారం  వారి కార్యాలయాల్లో కలిసి  వినతిపత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రెస్టారెంట్ మరియు బార్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డిలు తమ సమస్యలను మంత్రుల వద్ద ఏకరువు పెట్టారు.. వైన్ షాప్ ఫర్మిట్ రూమ్ రూల్స్ మార్చాలని, బారు బారుకు మధ్య దూరం పెంచాలని, బార్ లైసెన్స్ రెన్యువల్ విధానాన్ని ఆటో రెన్యువల్ గా కాకుండా ఐదు సంవత్సరాలకు ఒకసారి ఉండేలా చూడాలని కోరారు. వైన్ షాపుల సమయాన్ని ఉదయం 11 గంటలకు రాత్ర 10 గంటల వరకు ఉండేలా చూడాలని కోరారు. బార్ షాపుల పక్కన బెల్ట్ షాపులను లేకుండా చూడాలని, సెలవు దినాలను తగ్గించి లైసెన్స్ ఫీజును బందుల సమయాల్లో రిఫండ్ ఇచ్చేలా చూడాలని మంత్రులను కోరారు. సమస్యలు విన్న మంత్రులు ముఖ్యమంత్రి దృాఎష్టికి తీసుకెళ్లి పరిష్కారం మరియు చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



కాంగ్రెస్ పార్టీ  ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తున్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ  నాయకులు హర్షం వ్యక్తం చేశారు . ఈ సందర్భాన్ని  పురస్కరించుకుని ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారీ కెలా  నరేష్ ఆధ్వర్యం లో  సిఎం.రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఖైరతాబాద్ బడా గణేష్ విగ్రహం వద్ద పాలబిషేకం చేశారు. కార్యక్రమం లో అభిషేక్ రెడ్డి, తరుణ్, హరిధర్, పర్మేష్ తదితరులు పాల్గొన్నారు.
**సోమాజిగూడ/మేజర్ న్యూస్**

# ఎలైట్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్‌బాల్ లీగ్ ప్రారంభం

## – అతిపెద్ద కాలేజియేట్ స్లామ్ షోడౌన్ నేషనల్స్ – ఈ లీగ్ ఈనెల 21వ తేదీ వరకు..



సోమాజిగూడ/మేజర్ న్యూస్: యువ క్రీడాకారులను వెలికి తీయడమే లక్ష్యంగా కాలేజియేట్ స్లామ్ షోడౌన్ (సీఎస్ఎస్) ఆధ్వర్యంలో హైదరాబాద్లోని డ్రీమ్ బాస్కెట్బాల్ అకాడమీలో ఎలైట్ ప్రో బాస్కెట్బాల్ లీగ్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్బాల్ లీగ్ ప్రారంభమైంది. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, కళాశాలల ప్రతిభను ఒకచోట చేర్చే వేదిక ఇది. ఈ ఈవెంట్ ఈనెల 21వ తేదీ వరకు జరగనుంది. పన్నెండు లక్షల రూపాయల ప్రైజ్ ఉంది. ఇందులో వురుష విజేతలకు ఆరు లక్షలు, మహిళా విజేతలకు ఆరు లక్షలు ఇవ్వనున్నారు. ఇండియాలోని నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్ అంతటా ఒక నెల అంతా జోనల్ పోటీల తరువాత, ఫైనల్ షోడౌన్కు వేదిక సిద్ధమైంది. ఈ ఓపెన్ టోర్నమెంట్లో భారతీయ బాస్కెట్బాల్ కమ్యూనిటీ నుంచి అద్భుతమైన భాగస్వామ్యానికి సాక్ష్యమిచ్చింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలు, కళాశాల విద్యార్థుల అభిరుచి, నైవుణ్యాలను ప్రదర్శించింది. నేషనల్స్లో వురుషుల విభాగంలో ప్రతి జోన్ నుంచి ఛాంపియన్లు, రన్నరప్లు, మహిళల విభాగంలో ప్రతి జోన్ నుంచి ఛాంపియన్లు ఉంటారు.

ఈ సందర్భంగా ఎలైట్ ప్రో బాస్కెట్బాల్, ఎలైట్ ఉమెన్స్ ప్రో బాస్కెట్బాల్ లీగ్ సీఈవో సన్నీ భండార్కర్ మాట్లాడుతూ యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇది భారతీయ బాస్కెట్బాల్ భవిష్యత్తు వేడుకగా మారుతుందని చెప్పారు. అత్యుత్తమ విశ్వవిద్యాలయ క్రీడాకారులు ఈ స్థాయిలో పోటీపడడాన్ని చూసి సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ అథ్లెట్లు జాతీయ వేదికపై పోటీ పడేందుకు ఇది ఒక అద్భుతమైన అవకాశమన్నారు. రౌండ్ రాబిన్ ఆకృతిని అనుసరిస్తున్నామని తెలిపారు. ఇది ఛాంపియన్లను నిర్ణయించడానికి ఉత్కంఠభరితమైన పోటీతో ముగుస్తుందన్నారు. ఈ టోర్నమెంట్ కేవలం పోటీకి సంబంధించినది కాదన్నారు. భారత బాస్కెట్బాల్ భవిష్యత్తును సుగమం చేయనుందని తెలిపారు. అత్యుత్తమ కాలేజియేట్ ఆటగాళ్లను ఒకచోట చేర్చడం ద్వారా సీఎస్ఎస్ నేషనల్స్ యువ క్రీడాకారులు కళాశాల క్రీడల నుంచి ప్రొఫెషనల్ లీగ్లకు మారడానికి ఒక మార్గాన్ని రూపొందించడం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఇది భారతీయ బాస్కెట్బాల్లో స్థిరమైన అభివృద్ధి, శ్రేష్ఠతను నిర్ధారిస్తుందని తెలిపారు.

# రైతులకు 2 లక్షలు రుణమాఫీ సాహసోపేత నిర్ణయం

### ఈ దశాబ్దపు అతి పెద్ద వేడుక

ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రం లో గత ప్రభుత్వం చేసిన అప్పులు,, ఖాళీ అయిన ఖజానా తో ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఉన్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల శ్రేయాస్సును దృష్టిలోయుంచుకొని రైతులకు 2 లక్షల రుణ మాఫీ చేయదాన్ని సహసో పేత నిర్ణయంగా రైతులు అభివర్ణించారు.,రైతన్నలకు రుణమాఫీ పండుగ. నేరుగా రైతుల రుణ ఖాతాలో డబ్బు జమ ఏకకాలంలో 31 వేలకోట్ల రైతు రుణాలను మాఫీ చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు పాలాభిషేకం చేశారు. రైతులు దేశానికి వెన్నుముక అని ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలబడాలని ,దృఎడ సంకల్పంతో రైతులకు రుణమాఫీ చేస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకొని ఎన్నికల లో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నామని ,అల్వాల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు తెలిపారు . పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొ న్న వారు నిమ్మ అశోక్ రెడ్డి, కృా



ఎష్ణ గౌడ్, సి. యల్. యాదగిరి, సంతో ష్ రెడ్డి, నాగేశ్వర్ రావు, రాజసింహ రెడ్డి, నరేష్, కేబుల్ శేఖర్,సందీప్, పద్మ, విజయలక్ష్మి, విమల, లక్ష్మి, పి.బి. రాజు,వెంకట్, రాజేందర్, సత్యం,సుధాకర్ రెడ్డి,పాల్గొన్నారు

# ఘనంగా రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలకు పాలాభిషేకం



దుందిగల్ మేజర్ న్యూస్ : ఏఐసిసి అగ్ర నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఋణ మాఫీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతన్నలకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల రూపాయల రుణమాఫీ ప్రకటించినందున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రివర్గ సభ్యులకు రైతాంగం తరవున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం . అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలను అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు నవీన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సదానందం, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, బొంగునూరి కిశోర్ రెడ్డి, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతాకింది సురేశ్, అర్కల విజయ్ గౌడ్, పరశురాం గౌడ్, బత్తుల చిరంజీవి, మిద్దెల సీతారాం రెడ్డి, బండ్ల విజయ్ కుమార్, నిరంజన్, రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం కృషి : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం కృాఎషి చేస్తున్నారని ఇందులో భాగంగానే రైతు రుణమాఫీ చేసిందనీ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ప్రజల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ హామీని నెరవేర్చిందని, రూపాయి రూపాయి పోగేసి.. ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఒకేసారి 31వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫి చేసి దేశంలోని సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర



సృాఎష్టించారని అన్నారు. తొలి విడత రైతు రుణమాఫీతో 11 లక్షల 50 వేల మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన, అమలుచేస్తున్న అన్ని కార్యక్రమాలని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.లక్ష్మారెడ్డి, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, బొబ్బ రంగారావు, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, మోతె శ్రీనివాస్ యాదవ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు ..**

కాంగ్రెస్ నాయకుడు రషీద్ అహ్మద్ ఆధ్వర్యంలో గాజులరామారంలోని శ్రీరామ్ నగర్, ఎన్టీఆర్ నగర్ కు చెందిన పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు గురు వారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మా రెడ్డి, రషీద్, గుమస్తా మధు, ఖాజా భాయ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మహిళా కమిషన్ చైర్మన్గా నేరేళ్ల శారద ప్రమా ణస్వీ కారం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన సీని యర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మలూరు మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్ రెడ్డి, చం పాపే ట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , చైతన్య రెడ్డి, జైపాల్ రెడ్డి రాఘవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

# హబ్సిగూడలో రామేశ్వరీ సిల్క్స్‌ను ప్రారంభించిన ఈటల రాజేందర్

హైదరాబాద్, మేజర్ న్యూస్: హబ్సిగూడలో ని స్ట్రీట్ నెంబర్ 8 లో నూతనంగా ఏర్పాటు చేసిన రామేశ్వరీ సిల్క్స్ ను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుల ఈటెల రాజేందర్ ప్రారంభించారు. ఈటెల తో పాటు మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, బిజెపి హబ్సిగూడ డివిజన్ ఇన్ చార్జ్ మరినేని ఫణింద్ర, హిబ్సిగూడ డివిజన్ బిజెపి కార్పోరేటర్ చేతన హరీష్ లు కూడా హాజరయ్యారు. మాజీ శాసనసభ్యులు సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ మన్నికైన ఉత్పత్తులను అందించినప్పుడే వినియోగ దారుల మన్న లను చూడ కోరుతారని ఆయన అన్నారు నిర్వాహకులు మాటేటి దుర్గం ప్రకాష్ మరియు సునీత, మాటేటి సాయి కుమార్, ఉమా మహేశ్వరి లు మాట్లాడుతూ సిల్క్ వస్త్ర ఉత్పత్తుల రంగంలో అనుభవం ఉన్న తాము హౌజ్ ఆఫ్ వెడ్డింగ్ కలెక్షన్ కాన్సెప్ట్ తో ఏర్పాటు చేసిన రామేశ్వరీ సిల్క్స్ లో పట్టు, బ్రేడల్, కంచిపట్టు, పోచంపల్లి , ఉప్పాడ, గద్వాల్ లతోపాటు లెహంగాస్, కుర్తీ అండ్ మెటీరియల్, డిజైనర్ శారీస్ వస్త్ర ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని వివరించారు.

## ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఐఐఆర్ఎఫ్ ద్వారా తెలంగాణ, హైదరాబాదులో నెంబర్ వన్ ర్యాంకింగ్ పొందిన చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ ఇటీవల ఐబిడిపి, కేంబ్రిడ్జ్ ఐజిసిఎస్ఈ, సీబీఎస్ఈ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలను సాధించినట్టు అంతర్జాతీయ విభాగం ప్రిన్సిపాల్ సంచిత రాహా, తెలిపారు.

ఐబీడీపీ మే 2024 పరీక్షలో, 95 మంది విద్యార్థుల బృాఎందంలో, పాఠశాల ఈ సంవత్సరం సగటు 34 స్కోర్ను సాధించి, ప్రపంచ సగటు 30.32ని అధిగమించిందన్నారు. ముఖ్యంగా 15 మంది విద్యార్థులు 40 గ్రేడ్ పాయింట్లకు పైగా సాధించారన్నారు. అత్యుత్తమ ప్రదర్శనకారులైన స్నృాఎహ డియో, ఆమని సుసానా మద్దుకూరి 45కి 44 సాధించారన్నారు. కేంబ్రిడ్జ్ ఐజిసిఎస్ఈ 2024 పరీక్షల్లో 186 ఏ ప్లస్, 183 ఎ ఎంట్రీలతో అన్ని సబ్జెక్టులలో నూరు శాతం ఉత్తీర్ణత రేటు సాధించిందన్నారు. అదే రీతిలో 12వ తరగతి సీబీఎస్ఈ ఫలితాలు కూడా సాధించామన్నారు. అగ్ర విద్యార్థి దర్శికా సన్వారియా 96.8 శాతం స్కోర్ సాధించగా, 86.7 శాతం మంది విద్యార్థులు 75 శాతం, అంతకంటే ఎక్కువ సాధించారన్నారు. 10వ తరగతి సీబీఎస్ఈ లో కోసం, 93 శాతం మంది విద్యార్థులు 75 శాతం అంతకంటే ఎక్కువ స్కోర్లతో ఇద్దరు 99.2 శాతం స్కోర్లు చిరెక్ విద్యార్థులు సాధించారని చెప్పారు.

# శ్రీ వివేకానంద నగర్ అధ్యక్షునిగా మస్తాన్‌రెడ్డి నామినేషన్



అల్లాపూర్, మేజర్న్యూస్ : కూకట్పల్లి నియోజకవర్గం, అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికలకు దేవరింటి మస్తాన్ రెడ్డి తన ప్రత్యర్ధులతో కలిసి నామినేషన్ దాఖలు చేసారు. గతంలో కొంత మంది ఎన్నికలు జరగకుండా కోర్టును అశ్రాయించడంతో జరగవలసిన ఎన్నికలు వాయిదా పడి సుమారు నాలుగు సంవత్సరాలు ఎన్నికలు జరగలేదు. ఇప్పుడు మళ్లీ 2024లో ఎన్నికలు జరగడంతో ఈ ఎన్నిక రసవత్తరంగా మారింది. ఈ సందర్భంగా మస్తాన్రెడ్డికి మద్దతుగా మోయిన్ భాయ్, వెంకటేశ్వర్లు, రవీందర్ ముదిరాజ్, కృాఎష్ణమూర్తి, శ్రీనివాస్రెడ్డి, కృాఎష్ణయ్య ముదిరాజ్, చెల్లయ్య, రాజరెడ్డి, ధర్మారావు, ఆదినారాయణ, జయరాములు, ఎమ్.జయరామ్, జి.సతీష్రెడ్డి, గణపతి, నాయుడు, సందీప్, రమేష్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

## గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనం : శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఇచ్చిన మాటను నెరవేరుస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కి ప్రజల తరవున సీఎం రేవంత్ చిత్రపటానికి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్,కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పాం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రాహుల్ గాంధీ రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ నియోజకవర్గ కార్యకర్తలతో కలిసి గురువారం రోజు నల్లగండ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లు అధికారంలో ఉండి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 28 వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారని,ఆర్థిక నివుణులు కూడా రుణమాఫీ కష్టమని చెప్పిన ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయని తెలిసిన ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రైతు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారని రాహుల్ గాంధీ మాట ఇచ్చారంటే అది చేసి తీరుతారన్న నమ్మకం కలిగించడం మన బాధ్యతగా ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గం ప్రతి అడుగు ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగుతుందని వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు,మహిళ నాయకులు, యువజన, విద్యార్థి, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి 25 లక్షల రూపాయల విరాళం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ కాంప్లెక్స్ కాలనీ శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం జగన్మాత సేవలో నవీన్ శర్మ , బిఎన్రెడ్డినగ ర్ డివిజన్ జిహెఎమ్సి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సమక్షంలో శ్రీశ్రీశ్రీ అభయ అయ్యప్ప సేవా సమితి రామ సుబ్రహ్మణ్యం శర్మ, టీచర్స్ కాలనీలో నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మించుకునేందుకు 25 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. అందులో భాగంగా గురువారం 5 లక్షల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయం నిర్మించుకునేందుకు 25 లక్షల రూపాయలను విరాళంగా ఇవ్వడం చాలా సంతోషకరంగా ఉందని, వారికి వారి కుటుంబానికి ఆంజనేయ స్వామి, అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వల్లపురెడి, ఉపాధ్యక్షులు వెంకట్రెడ్డి, ప ప్రధాన కార్యదర్శి గణేష్, ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ కొండల్రెడ్డి, సెక్రటరీ బుచ్చిరెడ్డి, నాయకులు



నరసింహరెడ్డి, రవీందర్రెడ్డి, ఆదిత్యశర్మ, విష్ణువర్ధన్రెడ్డి, గోవర్ధన్రెడ్డి, జగదీశ్వర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెత్త కుప్పలను నిర్మూలించే కొత్త పరికరాన్ని జిహెచ్ఎంసి కమిషనర్కు అందజేత



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అబిడ్స్ లోని స్టాన్లీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లు కార్తీక్ మరియు కీర్తి లు తయారు చేసిన చెత్త కుప్పలను నిర్మూలించే ఎలక్ట్రానిక్ డివైస్ ను జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలికి గున్ఫౌండ్రీ కార్పొరేటర్ దంపతులు డాక్టర్ సురేఖ, ఓం ప్రకాష్ భిశ్వ లు గురువారం అందజేశారు ఈ సంద ర్భంగా వారు ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఉపయోగించే విధానాన్ని కమిషన ర్కు వివరించారు. ఎవరైనా చెత్తను రోడ్లపై వేయటానికి వస్తే ఈ పరికరం వారికి సూచనలు ఇవ్వడం, కెమె రాలో బంధించడం, సైరన్ ఇవ్వడం వంటి కార్యక్రమాలను డివైస్ లోని ప్రత్యేక సెన్సార్ ద్వారా చేస్తుందని అన్నారు. అనంతరం కార్పొరేటర్ దంపతులు డివిజన్లో ఏర్పడుతున్న సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు కాంట్రాక్టర్ల నిధులను జిహెచ్ఎంసి చెల్లించకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలన్నీ నిలిచిపోయాయని అన్నారు. చెత్త సమస్యలు, నాలాల ఓవర్ ఫ్లో, డ్రైనేజీ సమస్యలు, తాగునీటి




కలుషితం వంటి అత్యవసర పనులు నిలిచిపోయాయని తెలిపారు. వెంటనే కాంట్రాక్టర్లకు పెండింగ్ లో ఉన్న నిధులను విడుదల చేస్తే సమస్యలను పరిష్కరించేందుకు వీలు కలుగుతుంది అని వారు పేర్కొన్నారు.

# సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

కాప్రా, మేజర్ న్యూస్. కాప్రా డివిజన్ పరిధి సంఘమిత్ర కాలనీలో గురువారం స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా కాలనీ లో నెలకొన్న భూగర్భ , డ్రైనేజీ వ్యవస్థ రోడ్ల ప్యాచీలు, పార్కుల అభివృద్ధి, విధిదీపాల ఏర్పాటు, శానిటేషన్ సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో చర్చించి సరిత గతిన పరిష్కరించేందుకు తగిన కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు రోహిత్, కాలనీవాసులు సురేష్, రవి,, కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్, మల్లారెడ్డి, విటల్ నాయక్, బాబన్న , హరివుద్దీన్, సత్యనారాయణ ,రిజ్వాన్ పాల్గొన్నారు



# ఎన్నాళ్ళో వేచిన ఉదయం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : త్యాగరాయ గాన సభ, చిక్కడపల్లి లో తెలంగాణ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో కళాకారుల సంక్షేమమే ధ్యేయం ముఖ్య ఉద్దేశ్యం గా నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిథి గా విచ్చేసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖమాత్యులు శ్రీ. పొన్నం ప్రభాకర్ గౌడ్ , చిరకాల మిత్రుడు నుండి జ్ఞాపిక అందుకోవడం సంతోషం గా ఉందని, అలాగే కరీంనగర్ జిల్లా లో 30 సంవత్సరాల కింద పొన్నం ప్రభాకర్ తో ఉన్న స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ తన మిత్రుడు రాజకీయాల్లో, ఉన్నత స్థాయిలో మంత్రి గా ఉండటం సంతోషం గా ఉంది ఈ సందర్భంగా సంజయ్ భరద్వాజ్ తెలిపారు


# లాల్ దర్వాజా బోనాల వేడుక

## ప్రత్యేక అధికారిగా అంజన్ రెడ్డి బాధ్యత స్వీకారం



చార్మినార్; మేజర్ న్యూస్: చారిత్రక లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయం బోనాల వేడుక ప్రత్యేక అధికారిగా అంజన్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రంగ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారికి సంప్రదాయంగా స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ సీనియర్ అధికారులు శ్రీనివాస్ శర్మ. మహేందర్ రెడ్డి సురేందర్ల సమక్షంలో అంజన్ రెడ్డి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాని మహంకాళి ఆలయ కమిటీ ప్రతినిధులు పోసాని సదానంద ముదిరాజ్ కమిటీ చైర్మన్ సురేందర్ ముదిరాజ్.. ఎమ్ఐఎం శివ కుమార్.. ఆలయ కమిటీ భక్తజన కమిటీ ప్రతినిధులు మణికంఠ గౌడ్ తదితరులు ప్రత్యేక అధికారికి స్వాగతం పలికారు. వందల మంది మహిళా భక్తులు ప్రత్యేక అధికారి అంజన రెడ్డికి స్వాగతం పలికి ఆలయ సంప్రదాయ ఆచారాలను వివరించారు. జూలై 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బోనాల వేడుక బ్రహ్మోత్సవాల కార్యక్రమాల నిరోణపై ఆలయ కమిటీ ప్రతినిధులు రంగా రమేష్ గౌడ్ పోసాని సదానంద ముదిరాజ్ సురేందర్ ముదిరాజ్ శివ మదిరాజులు ప్రత్యేక అధికారి అంజన రెడ్డితో చర్చించారు. బోనాల వేడుకలకు ప్రముఖులు విచ్చేస్తున్న సందర్భంగా వారికి స్వాగతం పలికే ఏర్పాట్ల గురించి ఈ సందర్భంగా చర్చించారు

# 'యార్లగడ్డ'కు రసమయి- సినారె పురస్కారం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః రసమయి వ్యవస్థాపకులు డా.ఎంకే రాము ఆధ్వర్యంలో జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత డా.సి.నారాయణరెడ్డి 93వ జయంతిని పురస్కరించుకుని ఏపీ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు డా.యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ డా.సినారె పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం తెలుగు విశ్వవిద్యాలయంలో ఈనెల 22న సోమవారం సాయంత్రం 6గం.లకు నిర్వహిస్తున్నారు. పద్మశ్రీ ప్రొ. కొలకలూరి ఇనాక్, డా.సముద్రాల వేణుగోపాలాచారి, డా.కేవీరమణాచారి అతిథులుగా హాజరవుతున్నారు. ఎంకే ఆర్ ఆశాలత వ్యాఖ్యానం అందిస్తారు. సురేఖామూర్తి, చింతలపాటి మూర్తి, ఓరుగంటి రాజ్యలక్ష్మి సినారే గీతాలను ఆలపిస్తారు. జే.నరసింహారావు కార్యక్రమాన్ని సమన్వయం చేస్తారు. ఈమేరకు రసమయి వ్యవస్థాపకులు డా.ఎంకే రాము ఓ ప్రకటనలో తెలిపారు.

# డెంగ్యూ వ్యాధి నివారణ ప్రధాన లక్ష్యంగా జిహెచ్ఎంసి విశేష కృషి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా విస్తృత చర్యలకు జిహెచ్ఎంసి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే కొత్త నీరు వలన దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాల విద్యార్థుల నుండి పెద్దల వరకు దోమల వలన వచ్చే వ్యాధులు, వాటి నివారణకు ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలు, వ్యాధి ప్రబలినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ చర్యల పై నగర ప్రజలకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయి అధికారులు సిబ్బంది విశేష కృషి చేస్తున్నారు. ఈ వర్ష కాలంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య వ్యాధుల నియంత్రణకు ఏఎల్ఓ స్థాయి నుండి చీఫ్ ఎంట మాలజి వరకు, శానిటేషన్ వైద్య అధికారులు, సర్కిల్ స్థాయి డిప్యూటీ కమిషనర్ వరకు సమన్వయంతో పూర్తి స్థాయిలో దోమల నివారణ, వాటి ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. నగరంలో వ్యాధుల వలన నిరుపేద ప్రజలకు ఇబ్బంది కాకుడదనే ఉద్దేశ్యంతో జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అన్ని విభాగాల అధికారులను, సిబ్బందిని క్షేత్ర స్థాయిలో పర్యటించి నివారణ చర్యలకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో నియంత్రణ చర్యల పై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యటించి యాంటీ లార్వల్ ఆపరేషన్స్, ఐఈసి కార్యక్రమాలు, దోమలు ఉత్పత్తి అయ్యే హాట్ స్పాట్ ల పై దృష్టి సారించారు. అంతేకాకుండా నీరు నిల్వ ఉండే ప్రాంతాలైన నాలాలు, కుంటలు, చెరువుల అంచులలో నూనె బంతులు (ఆయిల్ బాల్స్) వేయడం జరుగుతున్నది. దోమల వలన ప్రబలిన డెంగ్యూ వ్యాధి ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో దోమల నివారణ, వచ్చే వ్యాధులపై సర్కిల్ పరిధిలో గల ప్రతి పాఠశాలలో విద్యార్థులతో పాటు బయాలజి టీచర్లకు పూర్తి స్థాయిలో ప్రదర్శన ఇచ్చి నివారణ చర్యల పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. గ్రేటర్ వ్యాప్తంగా 3557 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కాగా ఇప్పటివరకు 2262 పాఠశాలల్లో అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా మొత్తం 501 కళాశాలలో ఇప్పటి 232 కళాశాలలో అవగాహన కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగింది. మిగిలిన పాఠశాలలో కళాశాలలో వచ్చే వారంలో అవగాహన కార్యక్రమాలను పూర్తి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. జిహెచ్ఎంసి వ్యాప్తంగా 4846 కాలనీలు ఉండగా ఏఎల్ఓ గా పని చేసే సిబ్బంది మొత్తం 24 వదలకుపై గా ఉన్నారు. ఒక్కొక్కరికి జనాభాను బట్టి రెండు నుండి మూడు కాలనీలకు భాధ్యులను చేసి కేటాయించిన కాలనీలలో దోమల నివారణ, దోమలు పెరిగే ప్రదేశాలలో దోమలు ఉత్పత్తి కాకుండా నిరోధక చర్యలు ఇంటింటికి వెళ్లి అవగాహన కార్యక్రమాలు చేపట్టుటారు. ఫాగింగ్, యాంటీ లార్వాల్ ఆపరేషన్స్ చర్యలు తీసుకుంటారు. ముఖ్యంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారం టీఏఎల్ఓ లు దోమల నివారణకు సంబంధించిన వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటారు. పాఠశాలలో అవగాహన కల్పించే సందర్భంలో ఉత్సహవంతులైన విద్యార్థులను ఎంపిక చేసి వాలంటీర్లుగా గుర్తించి తోటి విద్యార్థులతో పాటు వారి వారి కాలనీలో దోమలు వ్యాప్తి పై అవగాహన కల్పించడంలో తమ వంతు భాగస్వామ్యాన్ని అందిస్తారు. ఈ విషయంలో కూడా నగరవాసులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పనికి రాని కూలర్లు, ట్యూబులు, ఇతర వస్తువులు మొక్కలు పెంచే తొట్టిలు ఎప్పటి కప్పుడువాటిలోని నీటిని తొలగించుకోనీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి జిహెచ్ఎంసి కోరింది.

# కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిన తర్వాత ఇంటికి ఖాళీ చేసివెళ్ళమని చెప్పడం ఎంతవరకు సమంజసం-పలువురు బాధితులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గత 70ఏళ్లుగా తాము సుల్తాన్‌బజార్‌లోని ఆర్య సమాజ్ స్థలంలోనే అద్దెకు ఉంటున్నామని,ఆకస్మాత్తుగా మాజీ కార్పొరేటర్ తక్షణమే ఇళ్ళను ఖాళీ చేసి వెళ్ళిపోవాలని తమమీద ధౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసమని బాధితులు గాయత్రి ఆర్య,బన్సీలాల్, ఆశోక్ అహుజా,రాకేష్ శర్మ,నిధి పాండే,రిద్విజ్ రెడ్డిలు వాపోయారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ తాత,ముత్తతల హాయంనుంచి దేవిన్‌బాగులో నివసిస్తున్నానమని, గత 60ఏళ్లుగా రూ.20ల అద్దెతో ఉంటూ ఆర్య సమాజ్‌కు అద్దె చెల్లిస్తూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. మాజీ కార్పొరేటర్ రాంచందర్‌రాజు మాత్రం తాము నివసిస్తున్న ఇళ్ళను బలవంతంగా ఖాళీ చేసేందుకు బల్దియా అధికారులను రప్పించి,తాము లేని సమయంలో నోటీసులు అందించి, ఆతర్వాత తీసివేసి తమ ఇళ్ళను కూల్చేందుకు కుట్ర పన్నుతున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, కోర్టు ఈనెల 26వ తేదివరకు స్టే ఆర్డర్ ఇచ్చిందని, స్టే ఆర్డర్ ఉన్నప్పటికి, ఇళ్ళను కూల్చేందుకు కుట్ర పన్నుతున్నారని, దీనివల్ల 13 కుటుంబాలు రోడ్డు పాలు అవుతాయని,ఈ విషయంపై తాము సి.ఎం. రేవంత్‌రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి, తమకు తగిన న్యాయం చేయాలని,లేనిచో తమకు ఆత్మహత్యలే దిక్కుగా నిలుస్తాయని బాధితులు ఆవేదనను వ్యక్తంచేస్తున్నారు.

# దేశ చరిత్రలోనే మొదటిసారిగా చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి : హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా చారిత్రాత్మకమైన నిర్ణయంతో భారీ మొత్తంలో రైతు రుణమాఫీ చేయబోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి ధన్యవాదాలు చెబుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచాలు కాల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట మేరకు రైతు రుణమాఫీని గడువు లోపలె అమలు చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శం అన్నారు. ఇలాంటి పథకాన్ని దేశమంతా అమలు చేసి రైతు రాజ్యం కోసం కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన అన్ని హామీలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏలూరు సత్యన (నాని), మామిళ్ళపల్లి శ్రీనివాస్, ముదునూరి కృష్ణంరాజు, వర్మ రాజు, లింగాల గంగాధర్, అల్లాడి మహేష్, శ్రీశైలం యాదవ్, రామచంద్రనాయక్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, నరసింహారెడ్డి, రమేష్, ప్రశాంత్, దినేష్ ,సుబ్బి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆల్వాల్ మేజర్ న్యూస్. : అల్వాల్ సర్కిల్ చిన్నరాయిని చెరువు లో మురుగు నీటిత కలుషితం కాకుండా చేసే ప్రయత్నంలో భాగంగా నీటి పారుదల విభాగం వారు (సివరేజ్డైరెక్షన్) పెద్ద పైపులు వేయడానికి ఎఫ్ టి ఎల్ ఆర్ ఫ్లాట్స్ మార్గం పరిశీలించగా ఆనందరావు నగర్ కాలనీ వాసులు అభ్యంతరము తెలిపారు ఎఫ్ టి ఎల్ ఫ్లాట్స్ గుండా కాకుండా ,రోడ్డు మధ్యల గుండా పోవాలని స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డికి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులకు వారు తెలియపరిచారు. పై అధికారులకు తెలియపరచి సముచిత న్యాయం చేస్తామని వారు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు డి ఈ నరేంద్ర కుమార్, ఏ ఈ మణికంత, ఏఈ పృథ్వి, ఏ ఎమ్ హెచ్ ఓ మంజుల నాయకులు మల్లేష్ గౌడ్, వివిన్ రాజు, గిరి, ప్రేమ్ కుమార్, కన్నా గౌడ్, రహమత్ ఖాన్ ,సాజిత్ కాలనీవాసులు హరిబాబు, శ్రీధర్ ఉమేష్ ,గౌరీ శంకర్, వెంకటేష్, శ్రీనివాస్ ,రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నాయుడు సత్యనారాయణ గౌడ్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నాయుడు సత్యనారాయణగౌడ్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి,,ఏలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ బొమ్మర బోయిన కేశవులు ప్రత్యేకంగా ఆయననుకల్సి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొని,నూతన చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు.

# ఏకలవ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన బెల్లయ్య నాయక్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,రాష్ట్రంలో ఎంతో వెనుకబడిన ఏరుకల జాతిని గుర్తించి,తమ జాతి అభివృద్ధికోసం గిరిజన శాఖ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన ఏకలవ్య జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏరుకల జాతికి రాష్ట్ర ప్రభుత్వం ఏల్లప్పుడు అండగా నిలుస్తుందని,ప్రభుత్వ పథకాల్లో తమ జాతికోసం ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. ట్యాంక్‌బాండ్‌వద్ద ఏకలవ్య విగ్రహన్ని ఏర్పాటు చేసేందుకు తనవంతు పూర్తిగా కృషి చేస్తానన్నారు. సాంబయ్య ప్రసంగిస్తూ ఏకలవ్యుడి జీవిత్ర చరిత్ర,ఆయన చేసిన త్యాగం గురించి ప్రత్యేకంగా పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని ఆయన కోరారు.

# ప్రజా కవి అందెశ్రీకి జన్మదిన శుభాకాంక్షలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రజా కవి, ప్రఖ్యాతి కవి, ఆశువు కవిత్వదిట్ట అందెశ్రీ కి గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బబ్బూరి బిక్షపతి గౌడ్లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీ లో ఆయనను శాలువ తో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తెలంగాణ రాష్ట్ర గీతానికి ప్రాణం పోసిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడిగా అందెశ్రీని వారు కీర్తించారు.

# 26న 'మాధురి' రచన 'వేటూరి గీతామృతం' ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః బృందావనం సాంస్కృతిక సంస్థ,తపస్వి మనోహరం సంస్థ సంయుక్త ఆధ్వర్యమంలో మాధురి ఇంగువ (అమెరికా )రచించిన 'వేటూరి గీతామృతం'సినీగీతాల విశ్లేషణ పుస్తకావిష్కరణ ఈనెల 26న సాయంత్రం 4గం.లకు తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత డా.చంద్రబోస్,లక్ష్మీభూపాల, వెంకట్ గరికపాటి,కొంపెల్ల వెంకటరావు అతిథులుగా హాజరవుతున్నారు. శ్రీవాణి, బొలిశెట్టి స్వాతి వ్యాఖ్యానం అందిస్తున్నారు. ఈమేరకు రచయిత్రి మాధురి ఇంగువ ఓ ప్రకటనలో తెలిపారు.

# అమీర్‌పేట్‌లో బడే నాల్ సాబ్-ఛోటే నాల్ సాబ్ పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అమీర్‌పేట్ వాసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అమీర్‌పేట్ గ్రామంలో ప్రతి ఏటా మొహార్రం పండుగ సందర్భంగా ఆషూర్ ఖానాలో ప్రతిష్టించిన "బడే నాల్ సాబ్-ఛోటే నాల్ సాబ్ "పీర్లను పెద్ద సంఖ్యలో పలు ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చి,పీర్లను దర్శించుకుని,అనంతరం పీర్లకు దట్టీలు సమర్పించి,తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పీర్లను ఏత్తుకున్న నరేందర్ సాగర్,ఖడ్కేకార్ విద్యా,శ్యామాలు ప్రత్యేకంగా భక్తులను ఆశీర్వదించి, ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరుల బంధుమిత్రుల సంఘం 22వ ఆవిర్భావ దినోత్సవం

ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్,135డివిజన్ సుభాష్ నగర్ లో అమరుల బంధుమిత్రుల సంఘం ఆధ్వర్యంలో గురువారం 22వ అమరుల బంధు మిత్రుల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరుల బంధుమిత్రుల సంఘం 22వ ఆవిర్భావ దినం దర్భంగా అమరులను స్మరించుకుంటూ సుభాష్ నగర్ స్థూపం దగ్గర ఎర్రజెండను ఆవిష్కరించారు స్థూపం దగ్గర బూటకపు ఎన్కౌంటర్లో మృతి చెందిన అమరులకు పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పద్మ కుమారి అంజమ్మ సత్య శాంత భవాని ఉష పెద్ద ఎత్తున పాల్గొన్నారు ప్రజా కళామండలి అరుణోదయ వారు విప్లవ గీతాల తో తమ బిడ్డల్ని సహచరులని తోబుట్టువులని రక్తసంబంధం ఉన్నవారిని కోల్పోయిన అమరుల కుటుంబ సభ్యులు గుండెలవేసేలా కన్నీరు పెట్టారు